


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 140 | శనివారం 20 జూన్ 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

# కాళేశ్వరం మళ్లీ ఖాళీగానే..!

## మేడిగడ్డకు మళ్లీ ముళ్లబాట

- ఈ ఏడాదీ నీటి నిల్వలు లేవు
- మేడిగడ్డలో మళ్లీ నిరాశే
- నవంబర్ వరకూ టెస్టులే
- మూడు బ్యారేజీలపై పరిశీలనలు
- 75 శాతం పరీక్షలు పూర్తి
- పునాది బలంపై కీలక అధ్యయనం
- 80 మీటర్ల లోతులో డ్రిల్లింగ్
- రాఫ్ట్ కింద ఖాళీలపై ఆందోళన
- పియర్ల భద్రతపై ఫోకస్
- రిపోర్టుల తర్వాతే మరమ్మతులు
- సీడబ్ల్యూసీ సూచనల కోసం ఎదురుచూపు
- ఎల్‌నినోతో సాగుకు ముప్పు
- ఉత్తర తెలంగాణకు నీటి కష్టాలు
- 2027 వేసవే లక్ష్యం
- ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ



**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** గత ప్రభుత్వం రూ.వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఈ ఏడాది కూడా నిరుపయోగంగా ఉండే అవకాశం ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఈ వర్షాకాలంలోనూ వినియోగంలోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. బ్యారేజీ భద్రత, పునాది స్థిరత్వం, పియర్ల పరిస్థితిపై కొనసాగుతున్న సాంకేతిక పరీక్షలు ఇంకా పూర్తికాకపోవడంతో నీటిని నిల్వలు చేసే అవకాశం లేదని ప్రభుత్వవర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మూడేళ్లుగా నీటి నిల్వలు లేక నిరుపయోగంగా ఉన్న మేడిగడ్డకు ఈ ఏడాది సైతం అదే పరిస్థితి కొనసాగనుంది. బ్యారేజీలో పియర్లు కుంగిన తీరుపై పరీక్షలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే 75 శాతం పరీక్షలు పూర్తయినట్టు ప్రభుత్వం చెబుతున్నా మిగిలిన పరిశీలనలు పూర్తవడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ నవంబర్ వరకు సాగవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ లోపు వర్షాలు ఊపందుకుంటే పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి.

**కొనసాగుతున్న కీలక టెస్టులు**

ప్రస్తుతం మూడు బ్యారేజీల పరిధిలో టెస్టులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా హైడ్రాలాజికల్, జియోటెక్నికల్ అధ్యయనాలు చేపట్టారు.

మిగతాది 2 లో..

## మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు బిగ్ షాక్..

### మహిళా కమిషన్ నోటీసులు


2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** మాజీ మంత్రి అమర్ నాథ్‌కు బిగ్ షాక్ తగిలింది. హోంమంత్రి వంగలపూడి అనితను 'మేకప్' మంత్రి అని విమర్శించడంపై మహిళా కమిషన్ సీరియస్ అయింది. వివరణతో పాటు విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది.

## టెలిగ్రామ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

### కేంద్రం ఉత్తర్వులను సమర్థించిన ధర్మాసనం


2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ రీ ఎగ్జామ్‌కు ముందు ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' కు ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భద్రతా కారణాల దృష్ట్యా టెలిగ్రామ్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది.కేంద్రం తీసుకున్న నిర్ణయం పూర్తిగా సమర్థించదగినదిగా ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.

## గాంధీ సరోవర్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్


2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కీలక అడుగు పడింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా మూసీ నదుల సంగమ స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది.

## షెడ్యూల్ ప్రకారమే నీట్ రీ ఎగ్జామ్

### పిటిషన్లపై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పరీక్షల వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21న జరగబోయే 'నీట్' రీ ఎగ్జామ్‌కు కేవలం 2 రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో.. పరీక్షకు సంబంధించిన పలు పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు అత్యున్నత ధర్మాసనం నిరాకరించింది. అయితే, జూన్ 21న జరగనున్న రీ–టెస్ట్‌ను నిలిపివేయాలని, వాయిదా వేయాలని కోరుతూ పెద్ద ఎత్తున పిటిషన్లు దాఖలయ్యాయి.



2 లో

అయితే, పరీక్షకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయినందున, ఈ దశలో పరీక్ష ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని కోర్టు పేర్కొంది. నీట్ పరీక్షకు సంబంధించిన అన్ని పిటిషన్లు ఇప్పటికే జస్టిస్ పి.ఎస్.నరసింహా నేతృత్వంలోని బెంచ్ ముందుకు లిస్ట్ అయి ఉన్నాయని, కాబట్టి ఈ కొత్త పిటిషన్లను కూడా ఆ బెంచే పరిశీలిస్తుందని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పష్టం చేశారు.

## రూ. 2,400 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ


2 లో

## బడి పిల్లలకు సర్కారు కానుక

### 22 వస్తువులతో 'స్టూడెంట్ కిట్'



2 లో

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులను కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమం నేడు అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ వేదికపై గౌరవ గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఈ కిట్లను స్వయంగా పంపిణీ చేయనున్నారు. ఈ వినూత్న విద్యా కార్యక్రమం ప్రారంభోత్సవానికి సర్కారు విద్యా సంస్థల నుండి దాదాపు 15,000 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

## శ్రీధర్‌బాబు.. మళ్లీ వెంటపడి ఓడిస్తాం!

### టీఆర్‌ఎస్ చీఫ్ కవిత మాస్ వార్నింగ్

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** మంత్రి శ్రీధర్ బాబును వెంటపడి మళ్లీ ఓడిస్తామని తెలంగాణ రక్షణ సమితి చీఫ్ కల్వకుంట్ల కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. ఇందులో భాగంగా ఆమె శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు మైన్‌ను సందర్శించారు. అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి వెళ్లి కార్మికులతో ముఖాముఖి మాట్లాడి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ కార్మికుడు తను పడుతున్న కష్టాలను, ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలించిపోయారు. కార్మికుడి బాధలు విని ఆమె కంటతడి పెడుతూ తాము తోడుగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై, మంత్రి శ్రీధర్ బాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు అన్నం పెట్టే సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే విద్రోహిగా మారిందని అన్నారు. ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ.50 వేల కోట్ల బకాయిలు పెట్టడంతో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని అన్నారు.


2 లో

కెరటం ( సామాన్యుడి ఆయుధం ) న్యూస్

శనివారం 20 జూన్ 2026

# శ్రీధర్‌బాబు.. మళ్లీ వెంటపడి ఓడిస్తాం! టీఆర్‌ఎస్ చీఫ్ కవిత మాస్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి



నేటికీ బ్రిటిష్ సిస్టమ్ నడుస్తోంది..

సింగరేణిలో ప్రొడక్షన్ టార్గెట్లు పెంచుతున్న ఆఫీసర్లు, కార్మికులకు కనీస సౌకర్యాలు, సరైన పనిముట్లు కల్పించడం లేదని కవిత ఆరోపించారు. అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదన్నారు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులకు వెన్నునొప్పి వస్తోందని.. వాటికి ప్రత్యామ్నాయాలు చూపాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి వ్యవస్థ నడుస్తోందని, ఆఫీసర్లు కార్మికులను వేధిస్తున్నారని ఫైర్ అయ్యారు. జేఎంఐటీలో ఉన్న వారికి తొమ్మిదేళ్లయినా ప్రమోషన్లు ఇవ్వలేదన్నారు. కార్మికులు, ఆఫీసర్లు రెండు కళ్లలా పనిచేయాలి కానీ, ఒకరిని అణచివేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

శ్రీధర్ బాబు.. మధ్యలోకి వస్తే ఖబడ్దార్!

మంత్రి శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో కొమురం భీమ్ విగ్రహావిష్కరణ సమయంలో నాతో పాటు ఆయన మనవడిని అరెస్ట్ చేయించారని అన్నారు. నాడు ఆయన చేసిన తప్పుకు తాము వెంటబడి మరీ ఎన్నికల్లో ఓడించామని, మళ్లీ ఇప్పుడు కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబద్దార్! మళ్లీ వెంటబడి మరీ ఓడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. తమను కార్మికులను కలవనీయకుండా 4 రోజులుగా పోలీసులు పెట్టి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అసలు సింగరేణిలోకి పోలీసులకు అనుమతే లేదని.. తాను వస్తున్నానని గేట్ మీటింగ్‌కు వస్తే జీతాలు కట్ చేస్తామని బెదిరించారట అంటూ కామెంట్ చేశారు. కార్మికుల జీతం కట్ చేస్తే తాను ఇక్కడే ధర్నాకు కూర్చుంటానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ ను గెలిపించాలని, కార్మికులు కాలర్ ఎగిరేసుకునేలా తాము అండగా ఉంటామని కవిత పిలుపునిచ్చారు.

# షెడ్యూల్ ప్రకారమే నీట్ రీ ఎగ్జామ్ పిటిషన్లపై విచారణకు సుప్రీంకోర్టు నిరాకణ




**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పరీక్షల వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21న జరగబోయే 'నీట్' రీ ఎగ్జామ్‌కు కేవలం 2 రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో.. పరీక్షకు సంబంధించిన పలు పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు అత్యున్నత ధర్మాసనం నిరాకరించింది. అయితే, జూన్ 21న జరగనున్న రీ-టెస్ట్‌ను నిలిపివేయాలని, వాయిదా వేయాలని కోరుతూ పెద్ద ఎత్తున పిటిషన్లు దాఖలయ్యాయి.

అయితే, పరీక్షకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయినందున, ఈ దశలో పరీక్ష ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని కోర్టు పేర్కొంది. నీట్ పరీక్షకు సంబంధించిన అన్ని పిటిషన్లు ఇప్పటికే జస్టిస్ పి.ఎస్.నరసింహ నేతృత్వంలోని బెంచ్ ముందుకు లిస్ట్ అయి ఉన్నాయని, కాబట్టి ఈ కొత్త పిటిషన్లను కూడా ఆ బెంచే పరిశీలిస్తుందని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వివాదానికి సంబంధించి అన్ని పిటిషన్లను ఇప్పటికే నిర్ణయించిన తదుపరి విచారణ తేదీల్లోనే క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అంతకంటే ముందే అత్యవసరంగా విచారణ చేపట్టే ప్రసక్తే లేదని ధర్మసనం తెలిపింది. పరీక్షకు ముందు ఇలాంటి పిటిషన్లపై విచారణ జరపడం వల్ల విద్యార్థుల్లో మరింత గందరగోళం, ఆందోళన నెలకొనే అవకాశం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. ధర్మాసనం తాజా నిర్ణయంతో జూన్ 21న జరగబోయే నీట్ యూజీ రీ ఎగ్జామ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా షెడ్యూల్ ప్రకారమే జరగనుంది.

# రూ. 2,400 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ వేదికగా రూ. 2,400 కోట్ల నిధులను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించేందుకు 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' లబ్ధిదారుల కోసం 2,400 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ ఫ్లాగ్‌షిప్ పథకం ద్వారా తొలిసారిగా ఈపీఎఫ్ఓ పరిధిలోకి వచ్చి ఉద్యోగంలో చేరిన యువతకు వన్-టైమ్ ఇన్సెంటివ్‌గా ఒక నెల వేతనం (గరిష్ఠంగా 15,000 వరకు) రెండు విడతల్లో నేరుగా వారి ఖాతాల్లోకి అందనుంది. అలాగే, కొత్తగా అదనపు ఉద్యోగాలను సృష్టించే యజమానులకు సైతం ప్రతి కొత్త ఉద్యోగిపై నెలకు ?3,000 వరకు ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ చొరవ 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య కాలంలో సృష్టించబడే కొత్త ఉద్యోగాలకు వర్తిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది.

ఈ వినూత్న ఉపాధి అనుసంధాన పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 15 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరినట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. మొత్తం 99,446 కోట్ల బడ్జెట్ కేటాయింపులతో సుమారు 3.5 కోట్లకు పైగా ఉపాధి అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఈ పథకం నడుస్తోంది. మొదటిసారి ఫార్మల్ రంగంలోకి ప్రవేశించే యువత సాధికారతకు, దేశంలో సామాజిక భద్రతను విస్తరించడానికి ప్రధాని మోడీ చేతుల మీదుగా జరిగిన ఈ నిధుల విడుదల ఒక కీలక మైలురాయిగా నిలవనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అహ్మదాబాద్ క్లాస్‌రూమ్‌లో 'ధురంధర్'.. మూవీ సీన్స్‌తో స్టాటిస్టిక్స్ పాఠాలు




**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** క్లాస్‌రూమ్‌లో మనకు తెలిసి బ్లాక్ బోర్డుపై బోరింగ్ పాఠాలు, ఫార్ములాలు, సిద్ధాంతాలు గుర్తకొస్తాయి. కానీ, దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐఎం అహ్మదాబాద్ లో మాత్రం స్టాటిస్టిక్స్ క్లాస్ చాలా డిఫరెంట్‌గా సాగింది. ఓ ప్రొఫెసర్ క్లిష్టమైన స్టాటిస్టిక్స్ పాఠాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా చెప్పడానికి బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్' సినిమా సీన్‌ను ఉపయోగించారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

రణవీర్ సింగ్ నటించిన 'ధురందర్ భటోలియా' కామెడీ సీన్‌ను సదరు ప్రొఫెసర్ క్లాస్‌రూమ్ ప్రొజెక్టర్‌పై ప్లే చేశారు. ఆ సీన్‌లోని క్యారెక్టర్ ప్రవర్తన, అక్కడ జరిగే సిట్యుయేషన్‌ను ఉదాహరణగా తీసుకుని 'స్టాటిస్టికల్ మోడల్స్, డేటా అనాలిసిస్' పాఠాలను విద్యార్థులకు వివరించారు. అయితే, సరికొత్తగా, కామెడీగా సాగిన ఈ టీచింగ్ స్టైల్‌కు విద్యార్థులు ఫిదా అయిపోయారు. క్లాస్‌రూమ్‌లో ప్రొఫెసర్ పాఠం చెప్తుండగా తీసిన ఈ చిన్న వీడియో క్లిప్ కాస్తా సోషల్ మీడియాలో చేరడంతో నిమిషాల్లోనే వైరల్‌గా మారింది. ఇక ఆ వీడియో చూసిన కొందరు నెజిజన్లు 'మా కాలేజీల్లో కూడా ఇలాంటి ప్రొఫెసర్లు ఉంటే ఎంత బాగుండేదో' అని కొందరు.. 'క్రియేటివిటీ అంటే ఇదే.. కష్టమైన సబ్జెక్టును కూడా ఎంత ఈజీగా బుర్రకెక్కించారో' అంటూ మరొకొందరు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కాళేశ్వరం మళ్లీ ఖాళీగానే..! మేడిగడ్డకు మళ్లీ ముళ్లబాట

మొదటి పేజీ తరువాయి

ఈ పరీక్షలు కాళేశ్వరం భవిష్యత్ ను నిర్ణయించనున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి ఆధారంగా ఉన్న పునాది పొరల బలం, భూగర్భస్థితి, రాఫ్ట్ కింద ఖాళీలు ఏర్పడ్డాయా? లేదా, మట్టి స్వభావం ఎలా ఉంది? అనే అంశాలపై అత్యాధునిక పరికరాలతో పరిశోధనలు చేస్తున్నారు. అందుకోసం భారీ డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగిస్తూ 80 మీటర్ల లోతు వరకు బోర్లు వేస్తున్నారు. సుమారు 240 అడుగుల లోతు నుంచి మట్టి నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో విశ్లేషిస్తున్నారు. అయితే సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల ప్రాంతాల్లో 900 అడుగుల లోతు వరకు మెత్తటి మట్టి పొరలు ఉన్నట్టు గతంలో గుర్తించిన నిపుణులు.. మేడిగడ్డ పరిసర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల ఇలాంటి భౌగోళిక పరిస్థితులు ఉన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించినట్టు సమాచారం. ఇదే పరిస్థితి బ్యారేజీ పునాది ప్రాంతంలో ఉంటే భవిష్యత్తులో మరిన్ని నిర్మాణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాఫ్ట్ కింద ఖాళీలు ఏర్పడటం అత్యంత ప్రమాదకరమని సాంకేతిక నిపుణులు భావిస్తున్నారు. రాఫ్ట్ కింద మట్టి కొట్టుకుపోయి ఖాళీలు ఏర్పడితే పియర్లపై అసమాన ఒత్తిడి పడే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పియర్లు బలహీనపడే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అందుకే.. కేవలం దెబ్బతిన్న పియర్లకు మరమ్మతు చేయడం కాకుండా మొత్తం బ్యారేజీ నిర్మాణ వ్యవస్థను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.

రిపోర్టుల తర్వాతే మరమ్మతులు

బ్యారేజీల్లో అన్నిపరీక్షలు పూర్తయిన తర్వాత సమగ్ర నివేదికను కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ (ఎన్డీఎస్ఏ)లకు అందజేయనున్నారు. ఆ సంస్థలు ఇచ్చే సూచనల ఆధారంగానే తుది మరమ్మతులకు ప్రణాళిక రూపొందించనున్నారు. మరోవైపు.. మేడిగడ్డలోని ప్రతి పియర్‌కు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. పియర్ల నిలువు స్థితి, కదలికలు, కాంక్రీట్ బలం, పునాది స్థిరత్వం వంటి అంశాలను సాంకేతిక బృందాలు పరిశీలిస్తున్నాయి. ఇప్పటికే పియర్లకు డ్యామేజీ ఏర్పడటంతో మరోసారి రిపీట్ కాకుండా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నది. ఎక్కడా రాజీ ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం తీసుకుంటున్నట్టు అధికారులు వివరిస్తున్నారు.

ఎల్‌నినోతో సాగునీటి కష్టాలు

మరోవైపు.. ప్రపంచ దేశాలను ఎల్‌నినో భయపెడుతున్నది. మరికొద్ది రోజుల్లోనే అది సూపర్ ఎల్‌నినోగా మారబోతున్నట్టు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఇప్పటికే జూన్ సగానికి పైగా గడిచినా ఇంకా ఆశించిన స్థాయిలో రాష్ట్రంలో వర్షాలు కురవలేదు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఈసారి కూడా వినియోగంలోకి రాకపోవడంతో ఉత్తర తెలంగాణ ప్రజలకు నీటికష్టాలు తప్పేలా లేవు. సాగు, తానీటికి ఇబ్బందులు వచ్చే అవకాశాలు లేకపోలేదు. కాళేశ్వరం వ్యవస్థ అందుబాటులో లేకపోవడం రైతాంగాన్ని కలవరపెడుతున్నది. ఓవైపు అనిశ్చిత వర్షాలు, మరోవైపు నీటి నిల్వలకు దూరమైన బ్యారేజీలు కలిసి సాగునీటి భద్రతపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.

వచ్చే వేసవి నాటికి పనులు

వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల ఫలితాలపైనే ఆధారపడి ఉంది. వచ్చే ఏడాది వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొచ్చేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. సాంకేతిక, హైడ్రలాజికల్ అధ్యయనాలు పూర్తి చేయడంతో పాటు సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం చేయాలని భావిస్తున్నది. పనులపై సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షిస్తున్నారు. ఈ పనులపై మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ.. ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడీషియల్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్ కమిషన్ ఎంక్వైరీ వంటి వాటిని చేయించామని పేర్కొన్నారు. ఎన్డీఎస్ఏ చెప్పిన టెస్టులను నిర్వహించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ లో పనులు మొదలుపెట్టి కేవలం ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పూర్తిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 వేసవి కాలంలో పనులు పూర్తిచేయాలనే టార్గెట్ పెట్టుకున్నామని వెల్లడించారు.

# బడి పిల్లలకు సర్కారు కానుక.. 22 వస్తువులతో 'స్టూడెంట్ కిట్'

మొదటి పేజీ తరువాయి





రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, అలాగే వివిధ సామాజిక వర్గాల గురుకుల పాఠశాలల విద్యార్థులందరికీ ఈ పథకం వర్తించనుంది.

విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా 'స్టూడెంట్ కిట్లు'..

విద్యార్థులు చదువుకునే విద్యా సంస్థల రకాన్ని బట్టి, వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ కిట్లలోని వస్తువులను ప్రత్యేకంగా రూపొందించింది. గురుకులాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు నిత్యావసరాలు, విద్యా సామగ్రితో కూడిన అత్యధికంగా 22 రకాల వస్తువులను ఈ కిట్లో చేర్చారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉండే విద్యార్థుల రోజువారీ అవసరాలకు సరిపోయేలా 10 రకాల వస్తువులతో కూడిన కిటు అందిస్తున్నారు. రోజూ బడికి వచ్చి వెళ్లే విద్యార్థుల కోసం పుస్తకాలు, స్టేషనరీతో కూడిన 7 రకాల ముఖ్యమైన వస్తువులను ఈ కిట్ ద్వారా పంపిణీ చేయనున్నారు. పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదనే ఉద్దేశంతో, కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా నాణ్యమైన వస్తువులతో ఈ 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్'లను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేసింది. నేటి ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ విద్యార్థులకు వీటిని విడతల వారీగా పంపిణీ చేయనున్నారు.

# గాంధీ సరోవర్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి



F. No. 13015/04/2025/US(L-I)
Government of India,
Ministry of Defence
Department of Defence
D (Lands)

Kartavya Bhawan-2, New Delhi
Date:18th June 2026

To
The Chief of Army Staff, New Delhi
The Director General Defence Estates, Delhi Cantt.

**Subject: Grant of Working Permission to Musi Riverfront Development Corporation (MRDC) Hyderabad to upgrade and develop Bapu Ghat into Gandhi Sarovar Project.**

Sir,

Reference Application ID No231020240959 received from Musi Riverfront Development Corporation (MRDC) through NOC Portal.

2. I am directed to convey the sanction of the President of India for grant of Working Permission to Musi Riverfront Development Corporation (MRDC), Hyderabad [Indenting Authority (IA)] on defence land admeasuring **83.814 acres** in Artillery Centre Golconda on the basis of creation of Equal Value Infrastructure (EVI) to upgrade and develop Bapu Ghat into Gandhi Sarovar Project in terms of MoD policy letter dated 02.02.2016, read with policy letters dated 21.10.2020, 19.02.2021, 03.03.2022, 04.03.2024 and 16.02.2026, as per details given below: -

Details of defence land Pockets and valuation

| S.No. | Pocket referred in AHQ letter dt 08.04.2026 | Details of defence land involved in such pocket and total extent (in acres) | Revenue Sy. No/TS No. and corresponding extent (in acres): Sy Nos | Area (in Acre) | Village | Mandal/District | Valuation(Rs.) |
|---|---|---|---|---|---|---|---|
| 01 | Pocket 2 & 3 | 30.4688 | 86 | 6.3476 | Bandlaguda | Gandipet /Ranga Reddy | 104,45,32,107.5244 |
| | | | 87 | 10.7147 | | | |
| | | | 88 | 8.168 | | | |
| | | | 126 | 5.2385 | Hyder guda | Rajendra Nagar / Ranga Reddy | |
| 02 | Pocket 4 | 8.0912 | 3/L/15 (Rev Sy No. 250, 251 & 252) | 8.0912 | Quila Mohd Nagar | Golconda /Hyderabad | 158,24,79,601.9901 |
| 03 | Pocket 5 | 39.725 | 91, 92, 94,& 96 of Bandalguda & 123, 124 & 125 of Hyderguda village | 39.725 | Bandlaguda & Hyderguda | Gandipet /Ranga Reddy; Rajendra Nagar /Ranga Reddy | 260,52,06,620.7816 |
| 04 | Pocket 6A | 5.529 | 94 | 5.529 | Bandlaguda | Gandipet /Ranga Reddy | 10,19,97,112.14 |
| Total | | 83.814 | | | | | 533,42,15,442.00/- |

3. The said Working Permission is subject to following terms and conditions: -

(i) The Working Permission on defence land admeasuring **83.814 acres** valued at **533,42,15,442/-** to IA is accorded on creation of EVI accruable to LMA (Army) in lieu of defence land.

Page 1 of 6

బాపు ఘాట్ ను రూ.533.42 కోట్ల విలువైన 83.818 ఎకరాల్లో గాంధీ సరోవర్ గా డెవలప్ చేసేందుకు వర్కింగ్ పర్మిషన్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంటూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిపై అభివృద్ధి పనులకు క్లియరెన్స్ ఇస్తున్నట్లు ప్రకటనలో పేర్కొంది.

రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ కృతజ్ఞతలు

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ నగరంలోని బాపూ ఘాట్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు పనులను చేపట్టేందుకు అనుమతి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అనుమతి లభించడం, తెలంగాణ ప్రభుత్వ విజన్ లక్ష్యాలను సాధించడంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మూసీ నది సమగ్ర పునరుజ్జీవనం, నదీ తీర ప్రాంతాల అభివృద్ధి, అలాగే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే పర్యావరణ, సాంస్కృతిక, సామాజిక వనరుల సృష్టి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఈ నిర్ణయం మరింత బలాన్ని చేకూరుస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మూసీ నది పరివాహక ప్రాంతం పర్యావరణపరంగా పునరుజ్జీవం పొందడమే కాకుండా ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రజా స్థలాలు, సాంస్కృతిక కేంద్రాలు, పర్యాటక ఆకర్షణలు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, భారత సైన్యం అందిస్తున్న సహకారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ మంత్రి అమర్‌నాథ్‌కు బిగ్ షాక్.. మహిళా కమిషన్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి



హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలను మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. మహిళలను కించపర్చేలా వ్యవహరించారని మండిపడింది. మహిళా ప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు తగదని సూచించింది. తమరు చేసిన వ్యాఖ్యలు సమాజంలో తప్పుడు సంకేతాలకు దారితీస్తాయని మహిళా కమిషన్ తెలిపింది. విచారణకు హాజరుకావాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించింది.

కాగా ఇటీవల కాలంలో విశాఖ జిల్లాలో జిల్లాలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ హోంమంత్రి అనితపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హోంమంత్రిని మేకప్ మంత్రి అంటూ విమర్శలు కురిపించారు. దీంతో కూటమి నేతలతో పాటు మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమర్ నాథ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.


అయితే అమర్‌నాథ్ మాత్రం వెనక్కి తగ్గలేదు. తనపై కేసులు పెట్టినా తాను చేసిన విమర్శలను వెనక్కి తీసుకునేది లేదని తేల్చి చెప్పారు. తనను, తమ పార్టీ అధినేతలను హోంమంత్రి అనిత కించపర్చే కామెంట్స్ చేశారని అప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు తాను వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పించేందుకే అలా అన్నానని అమర్ నాథ్ స్పష్టం చేశారు. దీంతో అమర్ నాథ్ వ్యాఖ్యలను మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసింది.

# టెలిగ్రామ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ కేంద్రం ఉత్తర్వులను సమర్థించిన ధర్మాసనం

**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ రీ ఎగ్జామ్‌కు ముందు ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' కు ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భద్రతా కారణాల దృష్ట్యా టెలిగ్రామ్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది.కేంద్రం తీసుకున్న నిర్ణయం పూర్తిగా సమర్థించదగినదిగా ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.కేంద్రం నిర్ణయం సరైనదే..

జాతీయ ప్రయోజనాలు, పరీక్షల పారదర్శకతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు చట్టబద్ధంగా ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. 'నీట్' వంటి దేశవ్యాప్త ప్రతిష్టాత్మక పరీక్షల విశ్వసనీయతను కాపాడటం అత్యంత కీలకమని కోర్టు అభిప్రాయపడింది. ప్రశ్నాపత్రాల లీకేజీచ, పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిరోధించేందుకు సోషల్ మీడియా, కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లపై నిఘా ఉంచడం ప్రభుత్వ బాధ్యత అని సమర్థించింది. పరీక్ష నిర్వహణకు ముందు శాంతిభద్రతలు, గోప్యతను కాపాడేందుకు కేంద్రం జారీ చేసిన ఆదేశాలలో తాము జోక్యం చేసుకోలేమని తెలుపుతూ టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. దీంతో నీట్ రీ-టెస్ట్ ముగిసే వరకు టెలిగ్రామ్‌పై కేంద్రం విధించిన ఆంక్షలు యథాతథంగా కొనసాగనున్నాయి.

# అమరావతి స్పీడప్: 'బ్యాంక్ స్ట్రీట్'పై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



**న్యూస్ డెస్క్, 19 జూన్ (కెరటం న్యూస్):** రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ కనెక్టివిటీలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధాని అమరావతి నగరంలో పీపీపీ విధానంలో డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. అమరావతిని నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. నివాస వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్‌తో పాటు , ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చెప్పారు.

జాప్యం చేయొద్దు

అమరావతి బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో వివిధ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణాల అంశంపై చర్చించారు. బ్యాంకు కార్యాలయాల నిర్మాణాలకు సీఆర్డీఏ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. బ్యాంక్ స్ట్రీట్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 13 బ్యాంకుల్లో 11 సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకు అప్పగించారని అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి సమన్వయంతో త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలి

రాజధాని ప్రాంతంలో సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన వైకుంఠపురం వరకు ఏడాది పొడవునా నీళ్లు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. పర్యాటక అభివృద్ధికి జల క్రీడలు, స్విమ్మింగ్ తదితర కార్యకలాపాలకు పెద్ద ఎత్తున అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అథారిటీ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణ పనులు, ఉండవల్లి గ్రామంలో ఎల్పీఎస్ లే అవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణం, పౌల్ట్రీ ఫారంల స్ట్రక్చర్లకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్ గా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్, సీఆర్డీఏకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తివేస్తే అగ్నిగోళం అవుతుంది :ఆర్. కృష్ణయ్య హెచ్చరిక

## వసతి గృహాలకు నిధులు విడుదల చేయాలి

## జులైలో సెక్రటేరియట్ ముట్టడి హెచ్చరిక కూరేళ్ల మహేష్ కుమార్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అలా చేస్తే ఈ రాష్ట్రం అగ్నిగోలం అవుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్‌పై ప్రభుత్వం తీసుకుం టున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేవిగా ఉన్నాయన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అండగా నిలిచే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎత్తివేయవద్దని ప్రభుత్వానికి సూచించారు.

**"ప్రజా పాలన, ప్రజలే సంక్షేమే"**

అనే అజెండాతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు విద్యార్థులను నట్టేట ముంచుతోందని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ విమర్శించారు.

రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలకు రూపాయి కూడా ఇవ్వకుండా, మరమ్మతులు చేయకుండా హాస్టళ్లను తెరిచిన పరిస్థితి నెలకొందన్నారు. పాత చింతకాయ పచ్చడి మాదిరిగా ఉన్న హాస్టళ్లను పట్టించుకోకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో కొత్త పథకాలు పెట్టి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్ఎస్ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం మాట్లాడుతూ గురుకు లాలు, వసతి గృహాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉన్న ఇల్లు సర్దకుండా కొత్త ఇల్లు కడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పెండింగ్‌లో ఉన్న పదివేల కోట్ల సంక్షేమ నిధులు, గురుకులాలకు సొంత భవనాలు, వసతి గృహాల మరమ్మతులకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే జులైలో వేలాది మంది విద్యార్థులతో సెక్రటేరి యట్‌ను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో విద్యార్ధి సంఘ నాయకులు దామల సత్యం, రామ్, దేవ్ బాబా, మోడీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంటకు రైతు బంధు ఇచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్

## జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రతి పంటకి రైతు బంధు ఇచ్చి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు మధిర లోని బీ.ఆర్.యస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల పాలనలో వ్యవసాయం పండుగలా ఉండేదని దాంతో ప్రతి పల్లెలో నిత్యం పండుగ వాతావరణం తో రైతే రాజు గా ఉన్నాడన్నారు. రైతుకు రైతు బంధు, రైతు బీమా తో పాటుగా సకాలంలో ఎరువులు అందుబాటులో ఉంచి పండించిన పంటను మొత్తం కొనుగులు చేసి పూర్తిగా రైతుకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుదన్నారు. మాయ మాటలు చెప్పి ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పంట సీజన్లు పోయిన రైతుకి రైతు బరోసా డబ్బులు మాత్రం ఇవ్వడం లేదన్నారు. ప్రతి పంట కి ఇవ్వకుండా ఎగ్గొడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రైతాంగానికి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచకుండా ఏదో యాప్ ల పేరుతో గందరగోళం సృష్టించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుదన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట కొనుగోలు విషయం లో రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని తెలిపారు. రైతులకు ఈ పంట సీజన్ కు అయినా రైతు బరోసా అందించాలని డిమాండ్ చేశారు.

ఈ నెల 22న నియోజకవర్గ స్థాయి సమావేశం

ఈ నెల 22వ తేదీ సోమవారం నాడు సాయంత్రం మధిర నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని దెందుకూరు గ్రామం వద్ద ఉన్న శ్రీరస్తూ కళ్యాణ మండపం లో నిర్వహించనున్నటు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. ఈ సమావేశం లో పార్టీ శ్రేణులకు సర్ పై అవగాహన సదస్సు మరియు పార్టీ సభ్యత్వ నమోదు పై దిశానిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి పార్టీ నియమించిన జిల్లా ఇంచార్జ్, ఎంఎల్సీ తక్కెళ్లపల్లి రవీంద్ర, మధిర అసెంబ్లీ సభ్యత్వ నమోదు కోసం నియమించిన ఇంచార్జ్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహా పలువురు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో సహకార సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్, పల్లపోతు వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, రంగి శెట్టి కోటేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి కౌన్సిలర్ వైవి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, అబ్బూరి రామన్ ,మాజీ కౌన్సిలర్ దీరావత్ మాధవి, రాఘవరావు, కుర్ర రంజిత్,కటికల సత్యనారాయణ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, బుర్రి బాబురావు, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, వేల్పుల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి

## సానుకూలంగా స్పందించిన కేంద్రం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విజ్ఞప్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వ్యక్తమయింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్), గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, రైల్వే డివిజన్ ఏర్పాట్ల ఆవశ్యకత గురించి ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ జీరో అవర్ లో ప్రస్తావించడం జరిగింది. అదేవిధంగా వీటి ఏర్పాటుకు సంబంధించి సమగ్రమైన సమాచారంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, పౌర విమానయాన, రైల్వే శాఖల మంత్రులకు ఎంపీ రవిచంద్ర వినతిపత్రాలు అందజేశారు.ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ఆ యా మంత్రిత్వ శాఖలు సానుకూలత వ్యక్తంచేస్తూ శుక్రవారం ఎంపీ వద్దిరాజుకు ప్రత్యుత్తరం ఇచ్చాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక, ఇంధన, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఎంపీ రవిచంద్ర సూచనలు, సలహాలను గుర్తించడం జరిగిందని ఆ యా మంత్రిత్వ శాఖలు లేఖలో పేర్కొన్నాయి. దేశ ఇంధన అవసరాలకు సరిపడే బొగ్గును సింగరేణి సంస్థనే సమకూర్చుతున్నదని, దీనికి కొత్తగూడెం ప్రధాన కేంద్రం అని,దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి భద్రాచలం క్షేత్రంలోనే కొలువైన్నారని, దక్షిణ గంగా పిలుచుకునే గోదావరి ఈ జిల్లా గుండా ప్రవహిస్తున్నదని ఎంపీ రవిచంద్ర తన వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా 1932లో కొత్తగూడెంలో (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్ ప్రారంభించబడిందని, దీని శతాబ్ది ఉత్సవాల సందర్భంగా డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తూ ఈ మార్గాన్ని భద్రాచలం మీదుగా బస్తర్ (ఛత్తీస్ ఘడ్), మల్కాన్ గిరి (ఒరిస్సా)వరకు పొడగిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో పాటు 4 రాష్ట్రాలకు ఈ జిల్లా ప్రధాన కూడలిగా మారి గొప్పగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రైల్వే డివిజన్, ఎయిమ్స్, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని మంజూరు చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు రాజ్యసభ జీరో అవర్ లో ప్రస్తావించిన, వినతిపత్రాలలో పేర్కొన్న అంశాలను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తపరుస్తూ ఆయనకు లిఖితపూర్వకంగా బదులిచ్చింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు లేఖ రాశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** ఈరోజు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత మరియు రైతుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ ప్రజల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత , వైస్ చైర్మన్ కోనాధని కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, దేవిశెట్టి రంగారావు, రంగా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు నకరికంటి రాజేశ్వరి, షేక్ రషీద్, బొల్లెద్దు విజయ్ కుమారి, యన్నం కోటేశ్వరరావు, దారా నాగార్జున, బాణావత్ వెంకటరమణ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు, పతేపరపు సంగయ్య, బొమ్మకంటి హరిబాబు, ఆవుల శ్రీను, ఈది అనిల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు దోర్నాల నాగమురళి, షేక్ జహంగీర్, బండారు నరసింహారావు, బిట్ర ఉద్దండయ్య, మాగం ప్రసాద్, మోదుగు బాబు, సూర్యదేవర కోటేశ్వరరావు, కోట డేవిడ్, మైలవరపు చక్రి, టీవీ రెడ్డి, కరివేద సుధాకర్ దూదేకుల జానీ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలోని నాయకులు సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నన్నక భార్గవ్ కు డాక్టర్ పట్టా ప్రధానం




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో టీఆర్ఆర్ మెడికల్ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదరం రాజనరసింహ, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రకుమార్ లు హాజరై ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసిన నాగులవంచ గ్రామానికి చెందిన నన్నక భార్గవ్‌కు డాక్టర్ పట్టాను ప్రదానం చేసి అభినందించారు. విద్యార్థులు వైద్య రంగంలో ఉన్నత సేవలు అందించి సమాజానికి ఉపయోగపడాలని అతిథులు ఆకాంక్షించారు. నన్నక భార్గవ్ డాక్టర్ పట్టా అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఆర్ మెడికల్ కాలేజీ చైర్మన్, వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి, నన్నక శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, అప్పారావు, అంబటి రవికుమార్, మరీదు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్. కె.పి.వివేకానంద.




**కుత్బుల్లాపూర్, 19 జూన్ (కెరటం న్యూస్):** ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని వారి నివాసంలో వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి, ఎంతో ఓర్పుతో వారి సమస్యలను ఒక్కొక్కటిగా విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర స్థానిక సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పలువురు స్థానిక ప్రజలు, సంఘాల ప్రతినిధులు అభిమానులు తమ కుటుంబ, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే కి అందజేసి ఆయా కార్యక్రమాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాధ్యమైన మేరకు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ప్రజానిబద్ధతను ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడారపు రవి, బొంపల్లి వారి నిశ్చితార్థ తాంబూలం కార్యక్రమం నిర్వహించిన ఆడారపు రవి కుటుంబ సభ్యులు



**కుత్బుల్లాపూర్ , 19 జూన్ (కెరటం న్యూస్):** ఆడారపు రవి, బొంపల్లి వారి నిశ్చితాంబూలం, చింతల్ వెంకటరామిరెడ్డి నగర్ హైదరాబాద్ వాస్తవ్యులు, తాండూరి వాస్తవ్యులు, బొంపల్లి రాములు తృతీయ కుమారుడు కార్తీక్ ను ఆడారపు రవి వారి యొక్క ప్రథమ కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమము బహు వైభవముగా ఆయా పెద్దల సమక్షంలో 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఆడారపు రవి, మీనాక్షి కుటుంబ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము వైభవముగా జరిపించి ఉన్నారు, దైవజనులు రెవరెండ్ కె ఎస్ జయ కుమార్, సమక్షంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ నెంబర్ బైబిల్ మిషన్ రెవరెండ్ జాన్ క్రీసుదాసు తెలుగుదేశం పార్టీ ఇచ్ఛాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్,మణిచందర్ ప్రకాష్ రెడ్డి, ఆడారపు కృపావరం ఈ కార్యక్రమమును ముందు ఉండి జరిపించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు

## సూర్యాపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**సూర్యాపేట, 19 జూన్ (కెరటం న్యూస్):** సూర్యాపేట పట్టణంలో, ఖమ్మం క్రాస్ రోడ్ లో ఎస్ ఎస్ సాజిద్ ఆధ్వర్యంలో, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా డాక్టర్ రామ్మూర్తి విచ్చేసి కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు.అనంతరం డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ,భారతదేశమే తన కుటుంబంగా భావిస్తూ, దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన, కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ, మంచితనం తన కులంగా, త్యాగం తన మతంగా భావిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా, నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న, భావి భారత ప్రధాని, యువనేత రాహుల్ గాంధీ, కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని, బిజెపి వైఖరి పైన ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, కాంగ్రెస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోలి రామిరెడ్డి ఏలూరు రవి,తణుకు ప్రసాద్,శని గాని రాంబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ 2026-27

## వార్షిక లక్ష్యములు కేటాయింపు

## ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ వివిధ పథకాల రాయితీలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, హైదరాబాద్ వారు 2026-27 సంవత్సరానికి తెలంగాణ స్టేట్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (TGMIP), నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (NMEO-OP), సమగ్ర ఉద్యాన మిషన్ (MIDH), పీఎం-రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (PM-RKVY), స్టేట్ బాంబూ మిషన్ (SBM) మరియు పట్టు పరిశ్రమ పథకాల లక్ష్యాలను మార్గదర్శకాలతో సహా ఖమ్మం జిల్లాకు కేటాయించారు. ఈ పథకాల క్రింద జిల్లాకు సుమారు రూ.66.00 కోట్ల ఆర్థిక వ్యయంతో వార్షిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించబడ్డాయని జిల్లా కలెక్టర్ టి.యస్.దివాకర, ఐ.ఎ.యస్. తెలిపారు.

1. తెలంగాణ స్టేట్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ 2026-27 మొదటి దశలో మొత్తం 15,310 ఎకరాలకు లక్ష్యాలు కేటాయించగా, రూ.2701.57 లక్షల ఆర్థిక వ్యయం మంజూరైంది. ఇందులో ఆయిల్ పామ్, ఇతర ఉద్యాన పంటలు, స్ప్రింక్లర్లు మరియు రెయిన్ గన్స్ లకు లక్ష్యాలు కేటాయించబడింది. డ్రిప్ కొరకు ఎస్టీ, ఎస్సీ లకు 90%, చిన్న, సన్న, బిసి లకు 80% మరియు ఇతర రైతులకు 70% రాయితీ కల్పించబడును. స్ప్రింక్లర్లు ప్రతి రైతుకు 65% రాయితీ కల్పించబడును.

ఈ సంవత్సరం నుండి డ్రిప్ ఇరిగేషన్ పథకంలో "ఆటోమేషన్ ద్వారా డ్రిప్" కొత్త గా ప్రవేశపెట్టారు. నీటి పారుదల వ్యవస్థను సెన్సర్లు, కంట్రోలర్లు మరియు వాల్వుల సహాయంతో స్వయంచాలకంగా మొబైల్ యాప్ ద్వారా నిర్వహించబడుతుంది. దీనివల్ల రైతు చేతితో మోటార్ ఆన్/ఆఫ్ చేయకుండా, నిర్ణయించిన సమయానికి లేదా నేల తేమ స్థాయిని బట్టి నీటిపారుదల స్వయంగా జరుగుతుంది. ఎంత నీరు అవసరమో, టైమ్ ప్రకారం నిర్ణయించబడి, నీటిపారుదల సమయాన్ని నియంత్రిస్తుంది. నేలలో తేమను కొలుస్తాయి. నీటితో పాటు ఎరువుల పంపిణీకి ఉపయోగపడతాయి. చిన్న, సన్న, ఎస్టీ, ఎస్సీ రైతులకు 55% రాయితీ, చిన్న, పెద్ద రైతులకు 45% రాయితీ కల్పించబడును.

1. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ ఖమ్మం జిల్లాకు మొత్తం 14,500 ఎకరాల ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాన్ని రూ.3127.93 లక్షల వ్యయంతో కేటాయించారు. ఇందులో టీజీ ఆయిల్ ఫెడ్ మరియు గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ సంస్థల ద్వారా అమలు చేపట్టబడుతుంది. ప్రభుత్వం ప్రతి ఎకరాకు రూ.50,918/- సబ్సిడీని 4 సంవత్సరాల వ్యవధిలో అందిస్తోంది. ఈ సబ్సిడీ లో నాటే మొక్కలు, నిర్వహణ, అంతర పంటల ఖర్చులు మరియు మైక్రో ఇరిగేషన్ కూడా ఉండటం విశేషం.1. సమగ్ర ఉద్యాన మిషన్ (మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్

జిల్లాకు రూ.598.54 లక్షల ఆర్థిక వ్యయంతో ఇందులో మామిడి, జామ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అరటి వంటి ఉద్యాన పంటల సాగు, మల్చింగ్, యాంత్రీకరణ పరికరాలు వివిధ ఉద్యాన పథకాలు అమలు చేయబడనున్నాయి.

1. పీఎం-రాష్ట్రీయ కృషి వికాస్ యోజ తీగజాతి కూరగాయల సాగు కోసం శాశ్వత పందిళ్ల నిర్మాణానికి ఒక యూనిట్‌కు రూ.50,000/- రాయితీ తో 30 యూనిట్లకు రూ.15.00 లక్షల ఆర్థిక లక్ష్యం కేటాయించబడినది.

2. స్టేట్ బాంబూ మిషన్

ప్రైవేట్ రంగంలో హై డెన్సిటీ వెదురు సాగుకు కొరకు 65 ఎకరాల లక్ష్యంతో రూ.9.36 లక్షల ఆర్థిక వ్యయం కేటాయించబడింది.

1. పట్టు పరిశ్రమ మల్బరీ సాగు విస్తరణ, రీయరింగ్ షెడ్ల నిర్మాణం మరియు షూట్ ఫీడింగ్ స్టాండ్ల ఏర్పాటుకు మొత్తం 100 ఎకరాలకు రూ.112.23 లక్షల ఆర్థిక వ్యయంతో లక్ష్యాలు కేటాయించబడ్డాయి. ప్రస్తుతం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో అన్ని పథకాల క్రింద లబ్ధిదారుల గుర్తింపు మరియు అమలు ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూదన్ తెలిపారు. అర్హులైన రైతులు తమ ధరఖాస్తులను సంబంధిత ఉద్యాన అధికారులు, సహాయ పట్టు పరిశ్రమ అధికారులను సంప్రదించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందవలసిందిగా కోరడమైనది.

ఉద్యాన అధికారుల వివరాలు :

1) కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల రైతులు పాలేరు ఉద్యాన అధికారి పి.అపర్ణ, ఫోన్ నెంబర్ 8977714104.

2) ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండల రైతులు మధిర డివిజన్ ఉద్యాన అధికారి ఎ.విష్ణు, ఫోన్ నెంబర్ 8977714113,

3) వైరా, కొణిజర్ల, కామేపల్లి, సింగరేణి, ఏనుకూరు మండలం రైతులు వైరా డివిజన్ అధికారి ఎ.వేణు, ఫోన్ నెంబర్ 8977714105,

4) ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలం రైతులు ఉద్యాన అధికారి జి.నగేష్, ఫోన్ నెంబర్ 8977714103,

5) సత్తుపల్లి, వేంసూర్ మండల రైతులు సత్తుపల్లి ఉద్యాన అధికారి కుమారి జి.శ్రావణి, ఫోన్ నెంబర్ 8977714114.

కావున ఆసక్తి గల రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని లాభదాయకమైన ఉద్యాన పంటల సాగు చేపట్టాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ కోరినారు. ఇతర వివరాల కొరకు మీ మండలానికి సంబంధించిన ఉద్యాన అధికారిని లేదా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో గల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంను నందు సంప్రదించగలరు.

# ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని నిష్పాక్షికంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కు ప్రజలందరూ తమ పూర్తి వివరాలతో స్వచ్ఛందంగా సహకరించా లని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగ వంతంగా చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించా లని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమా లు నిర్వహించా లని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించా లని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.


ప్రజలందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వివరాలు, కావాల్సిన ధృవీకరణలు బూత్ స్థాయి అధికారి సందర్శన సందర్భంగా సిద్ధం గా ఉంచాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రజలందరూ సంపూర్ణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డపై బిఆర్ఎస్ నాయకులు వెక్కిలి మాటలు



**అక్కన్నపేట, 19 జూన్ (కెరటం న్యూస్):** ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడి, పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు,ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడరో, అక్కడ చేసే ఎలాంటి సత్కార్యాలైనా నిష్ఫలంగా (వ్యర్థంగా) మిగిలిపోతాయి,అని సంస్కృత శ్లోకం విశదపరుస్తుంది, అక్కన్నపేట మండలంలో రామవరం గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు గిరిజన ఉద్యోగి పై అసభ్యకరంగా ప్రవర్తించడం పట్ల వారి బి ఆర్ ఎస్ నాయకులను కఠినంగా శిక్షించాలి అల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్ తీవ్రంగా ఖండించారు అంత గొప్ప సంస్కృతిక వారసత్వం కలిగిన భారతదేశంలో మనం జీవిస్తున్నాము, అలాంటి స్త్రీలను నేడు సభ్య సమాజం తలదించుకునే విధంగా హేళన చేస్తూ అవహేళనను గురిచేస్తూ అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామంలో ఏఈఓ అగ్రికల్చర్ ఎంప్లాయ్ పట్ల అక్కన్నపేట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అసభ్యకరంగా ప్రదర్శించడం బాధాకరం బి ఆర్ ఎస్ కార్యకర్తలము అని చెప్పుకుంటూ తిరిగే బి ఆర్ ఎస్ పార్టీ బడా నాయకులు ఒక గిరిజన ఆడబిడ్డ పట్ల అవహేళన,అసభ్య పదజాలంతో హృదయం గాయపరిచే విధంగా మాట్లాడటం భారతీయ రాష్ట్ర సమితి అని చెప్పుకుని తిరిగే వారికి భారతీయ సంస్కృతి మీద ఏమాత్రం విలువలు లేవు అని తేట తెల్లం అవుతుంది సొంత ఇంటి ఆడబిడ్డను గౌరవించలేని అధినాయకత్వాల క్రింద పనిచేస్తున్న వారి ప్రవర్తన అంతకు మించి అన్నట్లుగా ఉంటుంది సాటి స్త్రీని గౌరవించలేని ఈ ఉద్యమ పార్టీ అని చెప్పుకొని తిరిగే వారు సమాజాన్ని ఎంత బాగు చేస్తారు గిరిజన బిడ్డ అని చూడకుండా స్త్రీని అవహేళనగా, అసభ్యంగా ప్రదర్శించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు డి, టి,నాయక్ డిమాండ్ చేశారు ఈలాంటి వారిపట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డి,టి,నాయక్ కోరారు

## కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ పూజలు



**పెన్ పహాడ్, 19 జూన్ (కెరటం న్యూస్):** మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండా గ్రామంలో సర్పంచ్ ధరావత్ కవిత రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నూతన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ పూజలు వేదమూర్తులైన ఇరువంటి వెంకటరమణ శాస్త్రి, వారి బృందం చే ఘనంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజైన శుక్రవారం జల బిందెలతో నాభి శిలలకు ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దంపతులు, గ్రామ ప్రజలు తమ స్వహస్తాలతో నాభి శిలలకు అభిషేకం చేసి మురిసిపోయారు. నేడు బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు శివ నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్ నాయక్, గ్రామస్తులు కిషన్ నాయక్, బాలు నాయక్, భరత్ నాయక్, సైదా, ధరావత్ నాగేందర్, పీక్ల, సోమ్లా, హటియ సైదా, నాగులు, శ్రీను, వెంకన్న, నరేష్, పెద్ద ఎత్తున మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఎల్ స్టూడెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది పేద విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కొంపల్లి ఉమా శంకర్ గుప్తా





**కుత్బుల్లాపూర్, 19 జూన్ (కెరటం న్యూస్):** బోడుప్పల్ ఎంఐఎం కాలనీలో ఎన్టీఎల్ (ఎన్ టి ఎల్) స్టూడెంట్ ఫౌండేషన్ మూడో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ వి ఎఫ్ ) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒ స్టేట్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవీఎఫ్ జనరల్ సెక్రటరీ పబ్బా చంద్రశేఖర్ గుప్తా, శివ క్షేత్ర వనిత శక్తి ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హైమ విచ్చేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు కొంపల్లి ఉమాశంకర్ గుప్తా, చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ గుప్తా, పలువురు దాతలు నాయకుల చేతుల మీదుగా విద్యార్థులకు ఈ బ్యాగులు, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎన్టీఎల్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు. కార్యక్రమం అనంతరం హాజరైన విద్యార్థులకు, అతిథులకు నిర్వాహకులు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సొల్యూషన్స్ ఘనంగా ప్రారంభోత్సవం




**తొర్రూర్, 19 జూన్ (కెరటం న్యూస్):** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ సొల్యూషన్స్ షాప్‌ను తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ యువత మరియు స్థానిక వ్యాపారవేత్తలు కొత్త వ్యాపారాలు ప్రారంభించి స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని, ఇటువంటి నూతన సంస్థలను ప్రోత్సహించడం ద్వారా పట్టణ అభివృద్ధి మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రజలు స్థానికంగా అందుబాటులో ఉన్న సేవలను వినియోగించి కొత్త వ్యాపారాలను ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలను అందించే లక్ష్యంతో ప్రారంభమైన డిజిటల్ సొల్యూషన్స్ విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న వ్యాపార సంస్థల యజమానులు, స్థానిక నాయకులు, పెద్దలు, ప్రముఖులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది.

